క్లుప్తంగా

ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు


శిక్షణకు హాజరైన ఉపాధ్యాయులు

ఆమనగల్లు: పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో సోమవారం ప్రభుత్వ ఉపాధ్యాయులకు జాయ్‌ఫుల్ లెర్నింగ్‌పై శిక్షణ తరగతులు నిర్వహించారు. మండలంలోని అన్ని పాఠశాలలకు చెందిన 50 శాతం మంది ఉపాధ్యాయులు ఈ తరగతులకు హాజరయ్యారు. రిసోర్స్ పర్సన్‌లు ఆంజనేయులు, మల్లీశ్వర్, సంతోషిలు.. విద్యార్థులకు ఉత్సాహంగా పాఠాలు బోధించడం, విద్యార్థులకు అలసట రాకుండా ఉంచడం తదితర అంశాలపై ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో మండల నోడల్ అధికారి పాండు, ఉపాధ్యాయులు సునీత, స్వప్న, సుహాసిని, మహేందర్‌రెడ్డి, రాంచందర్, రేణుక, సంగీత, వెంకటేశ్, సంతోష తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఫలహారం బండి ఊరేగింపు

అబ్దుల్లాపూర్‌మెట్: పెద్ద అంబర్‌పేట పురపాలక సంఘం 4వ వార్డు బ్యాంక్ కాలనీలో బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని ఆదివారం రాత్రి ఫలహారం బండి ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. కాలనీ అధ్యక్షుడు లయన్ రాకేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో పోతురాజుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. కనకదుర్గ మైసమ్మ ఆలయం వరకు సాగిన ఫలహారం బండి ఊరేగింపుతో ప్రజలు సందడి చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సిద్దంకి కృష్ణారెడ్డి, మాజీ వార్డుసభ్యుడు లయన్ సంతోష్‌గౌడ్, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గ్రామాల్లో సీపీఎం నేతల పర్యటన


మురుగు నీటిని పరిశీలిస్తున్న నాయకులు

మంచాల: ప్రజా సమస్యలను గుర్తించేందుకు సీపీఎం నాయకులు గ్రామాల్లో పర్యటిస్తున్నారని పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యుడు సిలివేరు రాజు తెలిపారు. ఈనెల 10 నుంచి 20వ తేదీ వరకు గ్రామాల్లో సమస్యలు తెలుసుకుంటున్నారన్నారు. సోమవారం మండలంలోని ఆంబోత్ తండాలో నాయకులు పర్యటించారు. రేషన్ కార్డులు, పారిశుద్ధ్య, పింఛన్లు, భూసమస్యలు, ఆర్టీసీ బస్సుల సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో రవీందర్, సురేశ్, రాజేశ్, గోవింద్, సాయి, విఘ్నేష్, నితిన్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

బోరు మోటారు ఏర్పాటు


చెన్నారెడ్డిగూడలో బోరు వేయిస్తున్న నాయకులు

మంచాల: మండలంలోని చెన్నారెడ్డిగూడ గ్రామంలో తాగు నీటి సమస్య పరిష్కారం కోసం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి నిధులు మంజూరు చేశారని పీఏసీఎస్ డైరెక్టర్ జెనిగె వెంకటేశ్ అన్నారు. సోమవారం ఎమ్మెల్యే సహకారంతో జిల్లా పరిషత్ నిధులు నుంచి రూ.ఐదు లక్షల వ్యయంతో గ్రామంలో బోరు వేశారు. కార్యక్రమంలో నాయకులు జంగయ్య, పరమేష్, శ్రీశైలం, ఫకీర, దేవేందర్, లక్ష్మణ్, రమేష్, సురేష్, యాదగిరి పాల్గొన్నారు.

కత్తులతో దాడి కేసులో నిందితుల అరెస్టు

మాడ్గుల: యువకుడిపై కత్తులతో దాడికి పాల్పడిన కేసులో నిందితులను అరెస్టు చేసినట్లు సీఐ నాగరాజుగౌడ్ సోమవారం తెలిపారు. మండలంలోని సుద్దపల్లి గ్రామ సమీపంలో ఈ నెల 10న ఆర్కపల్లికి చెందిన పందుల లింగమయ్యపై దాడి జరిగిన సంగతి తెలిసిందే. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం ఇబ్రహీంపట్నం చెరువు కట్ట సమీపంలో నిందితులైన జగతయ్య, బాలరాజు, బిక్కయ్యలను అరెస్టు చేశామన్నారు. వ్యక్తిగత కారణాలతోనే దాడికి పాల్పడినట్లు సీఐ తెలిపారు. నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు.

డ్రైవర్స్ యూనియన్ ఏర్పాటు

తుక్కుగూడ: మున్సిపాలిటీలో ఆటో డ్రైవర్లు సూరంగుట్ట ఆటో డ్రైవర్స్ పేరుతో నూతన యూనియన్‌ను సోమవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్స్, ఏఐటీయూసీ నాయకులు కలిసి ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డులో కార్మిక సంఘం జెండాను ఎగురవేశారు.

వ్యాధుల కాలం.. అప్రమత్తతే ప్రధానం

వర్షాలకు అంటువ్యాధులు ప్రబలే అవకాశం

జాగ్రత్తగా ఉండాలని అధికారుల సూచన | గ్రామాల్లో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు


తుమ్మలూరులో సిబ్బందితో బ్లీచింగ్ చల్లిస్తున్న పంచాయతీ కార్యదర్శి


మహేశ్వరంలో దోమల నివారణకు ఆయిల్ బాల్స్ వేస్తున్న సిబ్బంది

మహేశ్వరం: ఇటీవల కురిసిన వర్షాలకు జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అక్కడక్కడ నీరు నిలిచి పరిశుభ్ర వాతావరణం నెలకొంది. ఫలితంగా అందులో దోమలు, ఈగలు ప్రబలి విష జ్వరాల బారిన ప్రజలను పడేస్తున్నాయి. పారిశుద్ధ్యం, తాగునీరు, ఆహార కలుషితాలతో అంటు వ్యాధులు ప్రబలే ముప్పు ఉంది. దీనికి ఏటా ఆయా వ్యాధుల పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఆరోగ్య శాఖ, పంచాయతీ అధికారులు ఎంత ప్రయత్నిస్తున్నా అనారోగ్య సమస్యలు చుట్టుముడుతూనే ఉన్నాయి. ప్రస్తుతం ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జ్వర సర్వే నిర్వహించి గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్నారు. వానాకాలం వ్యాధులు పొంచి ఉండడంతో మరోసారి అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు అప్రమత్తం కావాల్సిన ఆవశ్యకత ఏర్పడింది.

ఫ్రై డే– డ్రై డే

యంత్రాంగం వ్యాధుల నివారణకు ప్రణాళికలు రూపొందించి ముందుకు వెళ్తోంది. మండలంలోని పలు గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, పారిశుద్ధ్య కార్మికులు మురుగు కాల్వలను శుభ్రం చేస్తున్నారు. బ్లీచింగ్ పౌడర్ చల్లడం, పెంట కుప్పలు తీయించడంతో పాటు వర్షం నీరు నిల్వ ఉండకుండా తగు చర్యలు తీసుకుంటున్నారు. ఆరోగ్య శాఖ అధికారులు ప్రతి శుక్రవారం డ్రై డేగా పాటించి నిల్వ ఉన్న నీటిని తొలగిస్తున్నారు. గ్రామాల్లో ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, వైద్యులు శిబిరాలు నిర్వహించి వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేస్తున్నారు. ఈ పరిణామాలతో పరిస్థితి కొంత అదుపులోనే ఉంది.

నిరంతర పర్యవేక్షణకు కృషి



మండలంలో 31 గ్రామ పంచాయతీల్లో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా చేపడుతున్నాం. ఇటీవల స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమాన్ని ఐదు రోజులు నిర్వహించాం. మురుగు కాల్వలు, వర్షం నీరు నిల్వ ఉన్న చోట దోమలు వృద్ధి చెందకుండా రసాయనాలు పిచికారీ చేయిస్తున్నాం. పారిశుద్ధ్య పనులను ఎంపీడీఓ, ఎంపీఓ, పంచాయతీ ప్రత్యేకాధికారులు, కార్యదర్శులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.

– శ్రీలక్ష్మి, మండల ప్రత్యేకాధికారి, మహేశ్వరం

పరిశుభ్రంగా ఉంచుకోవాలి



వర్షాకాలం కావడంతో గ్రామాల్లో ప్రజలకు రోగాలు రాకుండా వైద్య శాఖ నుంచి తగు చర్యలు తీసుకుంటున్నాం. వ్యాధుల నివారణపై ఆరోగ్య శాఖ అప్రమత్తంగా ఉంది. గ్రామాలు, కాలనీల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి సూచనలిస్తున్నాం. దుబ్బచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు గ్రామాల్లో ఉన్న ఆరోగ్య కేంద్రాల్లో జ్వర సర్వే నిర్వహించి, రోగులకు మందులు పంపిణీ చేస్తున్నాం.

– పద్మావతి, వైద్యాధికారి, పీహెచ్‌సీ, దుబ్బచర్ల

ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయండి


వినతిపత్రం అందజేస్తున్న శ్రీనివాస్, రైతులు

కడ్తాల్: పంటలు ఎండిపోకుండా మండలంలోని మద్దెలకుంట తండాలో 100 కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను తాత్కాలికంగా ఏర్పాటు చేయాలని సింగిల్ విండో డైరెక్టర్ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం తండా రైతులతో కలిసి ఏఈ నరేందర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. రావిచేడ్ గ్రామ పంచాయతీ పరిధిలోని మద్దెలకుంట తండాలో వ్యవసాయానికి విద్యుత్ సమస్యలు తలెత్తుతుండటంతో వేసిన పంటలు ఎండిపోతున్నాయన్నారు. ఇటీవలే విద్యుత్ సమస్యను పరిష్కరించి అదనపు ట్రాన్స్‌ఫార్మర్, విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు రైతులు 16 డీడీలు సైతం చెల్లించారన్నారు. దీనికి అధికారులు స్తంభాలు మాత్రమే మంజూరు చేసి, పూర్తిస్థాయిలో సామగ్రిని పంపలేదన్నారు. దీంతో పనులు పూర్తయ్యే వరకు పంటలు ఎండిపోకుండా తాత్కాలికంగా తండాలో ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో రైతులు భాస్కర్, శ్రీను, శంకర్, రవి, డాక్యా, బాలు, వాచ్యా, హన్మా తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు దాతల చేయూత

టై, బెల్టు, షూ, ఐడీ కార్డుల అందజేత


టై, బెల్టు అందజేస్తున్న రవీందర్‌ముదిరాజ్

ఇబ్రహీంపట్నం రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థులకు దాతలు చేయూతనివ్వాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు కాకి రవీందర్ ముదిరాజ్ కోరారు. ఆదిబట్ల మున్సిపాలిటీ పరిధిలోని కొంగరకలాన్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆయన సోమవారం టై, బెల్టు, షూ అందజేశారు. ఈ సందర్భంగా రవీందర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. విద్యార్థులు దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకొని బాగా చదువుకొని, మంచి పేరు తీసుకురావాలన్నారు. గతంలో ఇదే పాఠశాలలో పని చేసిన ఉపాధ్యాయురాలు స్వప్న, రజితలు విద్యార్థులకు ఐడీ కార్డులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు స్వామి, ఉపాధ్యాయులు కృష్ణ, రాములు, నాయకులు సంతోష్, రాజు, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులపై బెంగతో..

హాస్టల్ నుంచి పారిపోయిన విద్యార్థులు

మాడ్గుల: హాస్టల్ నుంచి సోమవారం తెల్లవారుజామున పారిపోయిన విద్యార్థులను వార్డెన్‌కు అప్పగించినట్లు సీఐ నాగరాజుగౌడ్ తెలిపారు. పోలీసుల వివరాల మేరకు.. మండలంలోని కొత్త బ్రహ్మణపల్లి సెయింట్ గైతాన్స్ పాఠశాల విద్యార్థులు ఆకాశ్, రాజవీర్‌లు శని, ఆదివారాలు తమని చూడడానికి తల్లిదండ్రులు రాలేదని బెంగ పడ్డారు. దీంతో ఎవరికీ చెప్పకుండా తెల్లవారు జామున హాస్టల్ గోడ దూకి పారిపోయినట్లు చెప్పారు. వార్డెన్ ఫిర్యాదుతో సమాచారం అందుకున్న పోలీసులు వారి వివరాలను వాట్సాప్ గ్రూప్‌లలో షేర్ చేయగా సోమవారం సాయంత్రానికి ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి గేట్ వద్ద చిన్నారులను గుర్తించారు. ఈ మేరకు పోలీసులు విద్యార్థులను పట్టుకొని వార్డెన్‌కు అప్పగించినట్లు సీఐ వివరించారు.


కవాతు చేస్తున్న విద్యార్థులు

పంద్రాగస్టు ప్రదర్శనకు.. ప్రత్యేక సాధన


కోలాటంలో సాధన చేస్తున్న చిన్నారులు

ఆమనగల్లు: పంద్రాగస్టు వేడుకల కోసం విద్యార్థులు సిద్ధమవుతున్నారు. ఆమనగల్లు పట్టణంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు జెండా పండగ సందర్భంగా క్రీడాపోటీలు నిర్వహిస్తున్నారు. అలాగే ప్రదర్శనల కోసం విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. వేడుకలను విజయవంతం చేయడానికి చిన్నారులు తీవ్రంగా కసరత్తులు చేస్తున్నారు.

పంచాయతీ రాజ్ ఏఈగా ఇంద్రసేనారెడ్డి



అబ్దుల్లాపూర్‌మెట్: అబ్దుల్లాపూర్‌మెట్ మండల పంచాయతీరాజ్ ఏఈగా గుర్రం ఇంద్రసేనారెడ్డి బాధ్యతలు సోమవారం స్వీకరించారు. ఇబ్రహీంపట్నం ఏఈగా పనిచేస్తున్న ఆయన తాజాగా జరిగిన బదిలీలో భాగంగా అబ్దుల్లాపూర్‌మెట్ మండలానికి వచ్చారు. గతంలో పాత హయత్‌నగర్ మండలానికి సైతం ఇంద్రసేనారెడ్డి ఏఈగా పనిచేశారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

ఆలయానికి విరాళం అందజేత

తలకొండపల్లి: మండలంలోని గట్టుఇప్పలపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ ఆలయానికి బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్‌రెడ్డి రూ.పది వేల విరాళం అందజేశారు. ఈ మేరకు సోమవారం నగదును ఆలయ కమిటీ సభ్యులకు ఇచ్చారు. కార్యక్రమంలో భాస్కర్, ప్రశాంత్‌రెడ్డి, అంజయ్య, జాన్, నరసింహ, రమేశ్, మహేశ్, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

విద్యా పరిరక్షణకు ఏఐఎస్ఎఫ్ నిరంతర పోరు

తుర్కయంజాల్: ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవాలను మున్సిపాలిటీ పరిధిలోని మన్నెగూడలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి ఏనుగంటి శ్రీకాంత్ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్రం కోసం పోరాడిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని గుర్తు చేశారు. నాటి నుంచి నేటి వరకు ప్రభుత్వ విద్య పరిరక్షణ, శాస్త్రీయ విద్య, కామన్ విద్యా విధానంపై నిరంతరం పోరాటాలు చేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సభ్యులు సంసోన్, సైదులు, శివ ప్రసాద్, చందు, కుమార్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

శివాలయంలో ప్రత్యేక పూజలు

తుక్కుగూడ: శ్రావణమాసం రెండో సోమ వారం వేడుకలను మున్సిపాలిటీ పరిధిలోని జిన్నాయిగూడ ఛత్రగిరి లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలోని శివాలయంలో సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా శివుడికి అభిషేకాలు, ప్రత్యేక అలంకరణ, పూజలు చేశారు. భక్తులు స్వామివారికి మొక్కులు, కానుకలు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు అజయ్‌శర్మ, మురళీశర్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

వరద పైపులైన్ నిర్మాణ పనుల పరిశీలన

వనస్థలిపురం: అభివృద్ధి పనుల విషయంలో కాంట్రాక్టర్లు నాణ్యతాప్రమాణాలు పాటించేలా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి అన్నారు. సోమవారం డివిజన్ పరిధిలోని హైకోర్టు కాలనీలో జరుగుతున్న వరదనీటి పైపులైన్ నిర్మాణం పనులను అధికారులతో కలసి ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని కాలనీలలో వరద కాలువలలో పేరుకుపోయిన చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈ దామోదర్, ఏఈ చంద్రశేఖర్, వర్క్ ఇన్‌స్పెక్టర్ సురేష్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి

ఆమనగల్లు లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి


మొక్క నాటుతున్న లక్ష్మారెడ్డి తదితరులు

ఆమనగల్లు: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆమనగల్లు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పసుల లక్ష్మారెడ్డి కోరారు. పట్టణ సమీపంలోని సంకటోనిపల్లి వద్ద సోమవారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వన మహోత్సవంలో భాగంగా ఆయన మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం చేసే కార్యక్రమాల్లో అందరూ పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ జిల్లా చైర్మన్ నటరాజీయాదయ్య, మాజీ అధ్యక్షుడు జూలూరి రమేశ్, సభ్యులు చంద్రశేఖర్, రాంరెడ్డి, లయన్స్‌క్లబ్ పీఆర్‌ఓ పాషా తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన

ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వాస్పత్రిలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. ఈ శిబిరాన్ని ఆమనగల్లు లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి ప్రారంభించారు. కంటి వైద్య సహాయకులు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో 76 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఇందులో 25 మందిని కంటి ఆపరేషన్ నిమిత్తం ఎనుగొండలోని రాంరెడ్డి లయన్స్‌కంటి ఆస్పత్రికి తరలించారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు కొండల్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, ప్రభుత్వాస్పత్రి వైద్యాధికారి పరిక్షిత్ నరేందర్, ఎంపీహెచ్ఈఓ తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణానికి అనుమతులు ఇప్పించండి

ఎమ్మెల్యేకు కుర్మిద్ద గౌడ సంఘం వినతి


వినతిపత్రం అందజేస్తున్న గౌడసంఘం నాయకులు

యాచారం: గౌడ సంఘం భవన నిర్మాణానికి సంబంధించి అనుమతులు ఇప్పించాలని కుర్మిద్ద గ్రామ గౌడ సంఘం సభ్యులు సోమవారం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి వినతిపత్రం అందజేశారు. కుర్మిద్ద గ్రామ మాజీ సర్పంచ్ బందె రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో గౌడ సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యేను కలిశారు. వెంటనే అనుమతులు ఇప్పించి, నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని వారు కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారన్నారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ జోసఫ్, గౌడ సంఘం అధ్యక్షుడు మహేందర్, సభ్యులు శ్రీను, శ్రీకాంత్, శివ, కుమార్, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్‌తో జీవితాలు నాశనం

ఆదిబట్ల సీఐ రాఘవేందర్‌రెడ్డి



వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సీఐ రాఘవేందర్‌రెడ్డి, సంస్థ ప్రతినిధులు

ఇబ్రహీంపట్నం రూరల్: యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఆదిబట్ల సీఐ రాఘవేందర్‌రెడ్డి సూచించారు. షాలోమ ఆఫ్ హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఆదిబట్ల ఠాణాలో డ్రగ్స్ నివారణ వాల్ పోస్టర్‌ని సీఐ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. ఎక్కువగా విద్యార్థులు ఇలాంటి చెడు వ్యసనాలకు బానిసలైపోతున్నారన్నారు. ముఖ్యంగా గంజాయి, డ్రగ్స్ గ్రామీణ ప్రాంతాలకు విస్తరించాయన్నారు. వీటి నివారణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి పౌరుడు డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం పోలీసులకు సహకరించాలని కోరారు. డ్రగ్స్‌కు బానిసై జీవితాలను పాడు చేసుకోవద్దన్నారు. విద్యార్థులు మత్తు పదార్థాల జోలికి పోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డ్రగ్స్ నివారణ కోసం స్వచ్ఛంద సంస్థ పని చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కె.అశోక్, గౌరవ అధ్యక్షులు పెంటమ్మ, జంగయ్య, ఎస్ఐ రాజు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై అలుపెరగని పోరాటం

టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోపాల్‌నాయక్


జెండాను ఆవిష్కరిస్తున్న గోపాల్‌నాయక్


కడ్తాల్: ఉపాధ్యాయ సమస్యలపై టీఎస్ యూటీఎఫ్ నిరంతర పోరాటం చేస్తుందని ఆ సంస్థ జిల్లా అధ్యక్షుడు గోపాల్‌నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్ర భవనం ప్రాంగణంలో సోమవారం జాతీయ ఉపాధ్యాయ సంఘం (ఎస్‌టీఎఫ్ఐ) జెండావిష్కరణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గోపాల్ నాయక్ మాట్లాడుతూ.. టీఎస్ యూటీఎఫ్ నిరంతరం ప్రభుత్వ విద్యారంగ వికాసం, ఉపాధ్యాయుల సంక్షేమం, హక్కుల సాధనకు అలుపెరగని పోరాటం సాగిస్తుందని గుర్తు చేశారు. అదే విధంగా ఎస్‌టీఎఫ్ఐ దేశ వ్యాప్తంగా ఉపాధ్యాయ సమస్యలపై పోరాడుతుందని తెలిపారు. కార్యక్రమంలో యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి మల్లయ్యగౌడ్, ఉపాధ్యక్షురాలు కౌసల్య, సీనియర్ నాయకులు భాగ్యలక్ష్మి, రవీందర్‌రెడ్డి, బుచ్చమ్మ, నర్సింగ్‌రావు, మూర్తి, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

విజయ దండోరాను జయపద్రం చేయాలి



అబ్దుల్లాపూర్‌మెట్: ఎస్సీ వర్గీకరణ సాధించి ఢిల్లీ నుంచి మొదటిసారిగా హైదరాబాద్‌లో అడుగుపెడుతున్న మందకృష్ణ మాదిగకు స్వాగతం పలికేందుకు ఎమ్మార్పీఎస్ శ్రేణులు తరలిరావాలని మాదిగ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దర్శనం జంగయ్య కోరారు. మంగళవారం నిర్వహించే విజయ దండోరాను విజయవంతం చేయాలని పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఆయన సోమవారం మాట్లాడుతూ.. గత 30 ఏళ్లుగా దండోరా ఉద్యమం నిర్వహించి మాదిగల చిరకాల స్వప్నమైన ఎస్సీ వర్గీకరణను కృష్ణ మాదిగ సాధించారన్నారు. విజయోత్సవంతో హైదరాబాద్‌కు తరలివస్తున్న వేళ గతంలో లేని విధంగా స్వాగతం పలకాలని మాదిగలను కోరారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ఉన్న మాదిగలు, కుటుంబ సభ్యులతో సహా రాష్ట్ర రాజధానికి తరలిరావాలన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పాలకులు వెంటనే అమలు చేసేలా భారీ ప్రదర్శన ఉంటుందన్నారు.

ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలి


సాయికిరణ్ గుప్తాను సత్కరిస్తున్న కండెసాయి

ఆమనగల్లు: ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లోలో రాణించాలని బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు, జిల్లా ఆర్యవైశ్యసంఘం నాయకుడు కండె సాయి కోరారు. ఆమనగల్లు పట్టణానికి చెందిన గార్లపాటి సాయికిరణ్‌గుప్తా మొదటి ప్రయత్నంలోనే ఆర్అండ్‌బీ శాఖలో ఏఈగా ప్రభుత్వ ఉద్యోగానికి ఎంపికయ్యారు. దీనితో పట్టణంలో సోమవారం సాయికిరణ్ గుప్తాను అభినందించారు. కార్యక్రమంలో కృష్ణయ్య, తిరుమలేశ్ తదితరులు పాల్గొన్నారు.